
సనత్‌నగర్ శ్యామలకుంటలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాలనీ నాయకులు


బీజేఆర్ నగర్‌లో జగ్జీవన్‌రామ్‌కు విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు


ప్రేమ్ నగర్‌లో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి గౌడ్, నాయకులు మహమ్మద్ మోసిన్ ఖురేషి


కల్యాణ్ నగర్ వెంచర్‌3లో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పీవీ రవిశేఖర్ రెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులు

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గంలో శుక్రవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, పలు సంఘాల నాయకులు, అధికారులు, స్థానికులు జగ్జీవన్‌రామ్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ పేర్కొన్నారు. దళితుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ అని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి కొనియాడారు. కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీలో ఎమ్మార్పీఎస్ సికింద్రాబాద్ ఇన్‌చార్జి బోడ రవి కిరణ్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.


ఎర్రగడ్డలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డివిజన్ అధ్యక్షుడు సంజీవ తదితరులు


రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్‌హిల్స్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్


ఫిలింనగర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు


బోరబండ డివిజన్‌లో నివాళులర్పిస్తున్న అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి జై భీమ్ యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు



బీజేజేఆర్‌నగర్‌లో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎల్లమ్మ ఆలయం ఈవో నాగరాజు, హన్మంతరావు తదితరులు


ఎస్పీఆర్‌హిల్స్‌లోని జగ్జీన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు


సనత్‌నగర్ కాంగ్రెస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఆర్‌బీ నరేష్, సబిత, అజ్జు, రాహుల్, కిరణ్, కునాల్, అనిల్, మణిమాల, అశ్విని


బల్కంపేట ఎల్లమ్మ ఆలయం సమీపంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


గాంధీ భవన్ వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరిన చిన్న రమేష్, నాయకులు, మహిళలతో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజారుద్దీన్

వెంగళరావునగర్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల మహిళా నాయకులు స్వచ్ఛందంగా తమ పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. వెంగళరావునగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, జీటీఎస్ ఆలయ కమిటీ చైర్మన్ చిన్న రమేష్‌తో పాటు పలువురు నాయకులు, మహిళలు గాంధీ భవన్‌లో అజారుద్దీన్, పార్టీ నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, నాయకులు మక్బుల్, నారాయణ్ రావు, శ్రీనివాస్ గౌడ్, సురేష్, విజయా గౌడ్, వెంకటరమణమ్మ, లక్ష్మీగౌడ్, రాజమ్మ, జయశ్రీ, రాజమణి, వీణ, సీత, వి.శ్రీనివాస్, వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు మాఫీ చేయాలి

ఎర్రగడ్డ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రజక వృత్తిదారులకు 250 యూనిట్ల విద్యుత్ బిల్లులు వెంటనే మాఫీ చేయాలని సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ కన్వీనర్ రాపర్తి అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన సుల్తాన్ నగర్‌లో ఎర్రగడ్డ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రజక వృత్తిదారులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రజకులకు 250 యూనిట్ల విద్యుత్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలు దాటినా విద్యుత్ బిల్లులు మాఫీ చేయలేదని, విద్యుత్ బిల్లులు కట్టాలని విద్యుత్ లైన్‌మెన్లు, ఏఈలు ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రజకుల పెండింగ్ బిల్లులు మాఫీ చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే రజక వృత్తిదారుల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, రజక వృత్తిదారులు బిక్షపతి, శ్రీనివాసు, గోపాల్, యాదగిరి, స్వామి, రమేష్ పాల్గొన్నారు.


సుల్తాన్ నగర్‌లో విద్యుత్ బిల్లులతో నిరసన తెలుపుతున్న అశోక్, రజక వృత్తిదారులు

బీజేవైఎం రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా చక్రవర్తి



ఖైరతాబాద్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా ఖైరతాబాద్‌కు చెందిన చక్రవర్తి నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించినందుకు సంతోషంగా ఉందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రాష్ట్రంలో రెండంకెల ఎంపీ సీట్లు సాధించడమే లక్ష్యంగా ముం దుకు వెళ్తున్నామన్నారు.

చెరువు రక్షణకు సుప్రీంకోర్టుకు వెళ్తాం


మాట్లాడుతున్న డాక్టర్ లుబ్నా సర్వత్

పంజాగుట్ట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): నగర శివారు శివరాంపల్లిలోని సుమారు 400ఏళ్ల చరిత్ర ఉన్న బమ్ రుక్నుద్దౌల చెరువును రక్షించుకునేందుకు సుప్రీం కోర్టుకు వెళ్తామని సామాజిక కార్యకర్త డాక్టర్ లుబ్నా సర్వత్ అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. నగరం, శివారు ప్రాంతాల్లో చెరువులు కబ్జా అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జీవరాసుల మనుగడకు ప్రధాన వనరు అయిన నీటిని సంరక్షించుకోవడంలో ప్రజలు, ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు అత్యంత విచారకరమని అన్నారు. శివరాంపల్లిలోని నేషనల్ పోలీస్ అకాడమీకి ఎదురుగా ఉన్న బమ్ రుక్నుద్దౌల చెరువుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం కబ్జాల పర్వం మరింత తీవ్రతరం అయిందని, 2017లో చెరువు విస్తీర్ణం సుమారు 17 ఎకరాలని సూచించిన ప్రభుత్వ సంస్థలు, అనంతరం తక్కువ విస్తీర్ణంలో ఉందని చూపించాయన్నారు. ఇలా పొంతన లేని సర్వే నివేదికలను ముందుంచి మొత్తం కబ్జాకు గురయ్యేందుకు తోడ్పడ్డారని మండిపడ్డారు. ఎఫ్.టీ.ఎల్ పరిధిలో కట్టిన అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. స్థానిక నీటి అవసరాలను తీర్చుతున్న చెరువు కబ్జా విషయం తెలుసుకుని తాను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)ని ఆశ్రయించానని తెలిపారు. తన కేసును వాయిదా వేసిన ఎన్జీటీని మరోసారి సంప్రదిస్తానని ఆమె చెప్పారు. అక్కడ న్యాయం జరగకపోతే దేశ అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లిను చెరువును కాపాడుతానన్నారు. చెరువుల రక్షణ కోసం పోరాడుతున్న తమతో ప్రజలంతా కలిసి రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఏపీ మైనారిటీ కమిషన్ మాజీ సభ్యుడు, న్యాయవాది సయ్యద్ తారక్ ఖాద్రి,ఇంజనీర్ ఫారుక్ హోస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్‌లో 'మైగ్లామ్ పాప్ అప్' ఎగ్జిబిషన్


ప్రత్యేక కలెక్షన్స్‌ని తిలకిస్తున్న శ్రీదేవి నిరుప్

బంజారాహిల్స్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ఉగాది, సమ్మర్ ప్రత్యేక కలెక్షన్స్ మై గ్లామ్ పాప్ అప్ ఎగ్జిబిషన్‌లోని వస్త్రాలు చాలా ఆకర్షనీయంగా ఉన్నాయని హస్తకళా ఆర్టిషన్ ఫౌండేషన్, సిలాయి ఫౌండర్, డిజైనర్ శ్రీదేవి నిరుప్ అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ తాజ్ కృష్ణ ఎదురుగా ఉన్న లేబుల్స్ పాస్‌అప్ స్పేస్‌లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న మై గ్లామ్ పాప్ అప్ ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించారు. నగర ఫ్యాషన్ ప్రియులకు ఈ ఎగ్జిబిషన్ అమితంగా ఆకట్టుకుంటుదన్నారు. డిజైనరీ, వీవర్స్ కలెక్షన్స్, జ్యువెలరీ ప్రత్యేక కలెక్షన్స్‌ను ఏర్పాటు చేశామని నిర్వాహకురాలు సుచరితరావు తెలిపారు. మహిళలు ఈ ఎగ్జిబిషన్‌ని సందర్శించి సరికొత్త కలెక్షన్స్‌ను తిలకించాలని కోరారు.

బీఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ కార్మికులకు అన్యాయం

● ప్రొఫెసర్ కోదండరాం

రాంనగర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని, ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలు జరిగాయని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, ఐఎన్‌టీయూసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాజిరెడ్డి ఉద్యోగ విరమణ సభ శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ముఖ్యఅతిథులుగా కోదండరాం, ఐఎన్‌టీయూజీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి. సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. రాజిరెడ్డి మూడు దశాబ్దాలకు పైగా కార్మిక నాయకుడిగా ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన ఉద్యోగ విరమణ చేసినప్పటికీ ఆరీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ నాయకుడిగా పోరాటంచేయాలని సూచించారు. జి. సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే చర్యలు త్వరలో పూర్తవుతాయన్నారు. కార్మిక సంఘాల పునరుద్ధరణ జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కె. రాజిరెడ్డి మాట్లాడుతూ.. కండక్టర్‌గా ఉద్యోగం ప్రారంభించి కార్మిక నాయకుడిగా ఎదిగానని తెలిపారు. భవిష్యత్‌లో కూడా కార్మికుల పక్షాన పోరాటం చేస్తానన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, మదర్ డెయిరీ పూర్వ ఎండీ యుగేందర్‌రెడ్డి, టీఎస్ ఆర్టీసీ ఐఎన్‌టీయూసీ విభాగం అదనపు కార్యదర్శులు అబ్రహాం, గోపాల్, సాయిరెడ్డి, తెలంగాణ ఉద్యమ కారుల వేదిక నగర అధ్యక్షుడు ఆర్. ప్రకాష్, లారీ కం ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు ఆర్‌డీ చంద్రశేఖర్, నల్లవెల్లి అంజిరెడ్డి తదితరులు పాల్గొని రాజిరెడ్డిని సత్కరించారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మోసం చేశాడు

● చెన్నూరు, ఆలంపూర్ అభ్యర్థులు శ్రీనివాస్, ప్రసన్న


బీఎస్పీకి రాజీనామా చేస్తున్నామని ప్రకటిస్తున్న శ్రీనివాస్, ప్రసన్న కుమార్

పంజాగుట్ట, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): బహుజనులకు గొంతుకగా ఉంటానని చెప్పడంతో మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను నమ్ముకుని బీఎస్పీ)లో చేరితే రాత్రికి రాత్రి పార్టీ మారి తమను మోసం చేశాడని చెన్నూరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దాసారపు శ్రీనివాస్, ఆలంపూర్ అభ్యర్థి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సోదరుడు డాక్టర్ ఆర్.ప్రసన్న కుమార్ వాపోయారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తాము బీఎస్పీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. బహుజన వాదాన్ని భుజానికి ఎత్తుకున్న ఆయనతో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని భావించిన యువత ఆయన చేసిన మోసం జీర్ణించుకోలేక పోతున్నారని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. గతంలో ఆయన బీఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వం చేసిన అవకతవకలు, అక్రమాలు, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై మాట్లాడారని, ప్రస్తుతం ఓ నియంత, కుటుంబ పాలన చేసిన వ్యక్తి చెంతకు చేరి ఆ పార్టీ కండువా కప్పుకున్నారని ఆరోపించారు. ప్రత్యక్ష రాజకీయాల్లో రావాలని మంచి ఉద్యోగాన్ని వదులుకుని పార్టీలో చేరితే మోసం చేశాడని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం చేసిన కుంభకోణాలు, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడంతో పాటు దేశంలో లౌకిక వాదాన్ని రక్షించుకునే ఉన్నత లక్ష్యంతో తాము బీఎస్పీని వీడి కాంగ్రెస్‌లో చేరనున్నట్టు వారు ప్రకటించారు. తమతో పాటు మరో 13మంది నేతలు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పనిచేయనున్నట్టు వారు తెలిపారు.

ఎస్సీ ఉపకులాల సమస్యలు పరిష్కరించాలి


సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇస్తున్న ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి

పంజాగుట్ట, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఎస్సీ ఉపకులాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కుల ధ్రువీకరణ పత్రాలను తహసీల్దార్ అందించేలా చర్యలు తీసుకోవాలని, సమస్యలను పరిష్కరించాలని కోరామని బైరి వెంకటేశం మోచి తెలిపారు. తమ డిమాండ్లపై సీఎం సానుకూలంగా స్పందించారని చెప్పారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలిసినట్టు చెప్పారు.

యువకుడిపై దాడి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): అకారణంగా యువకుడిపై దాడి చేసిన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. యూసుఫ్‌గూడకు చెందిన అస్లాం పాషా రహ్మత్‌నగర్ చౌరస్తాకు వెళ్లగా అక్కడ పాల వ్యాపారం చేసే క్రాంతి, టీ స్టాల్ ఓనర్ కుమార్, ఓ ఆటో డ్రైవర్ గొడవపడి దాడి చేశారు. దీంతో ముక్కు భాగంలో పలు చోట్ల గాయాలైన అస్లాం పాషాను అతడి స్నేహితుడు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి అతని తండ్రి అఫ్సర్ పాషాకు ఫోన్ చేశాడు. అఫ్సర్ పాషా ఆస్పత్రికి వెళ్లి విషయం తెలుసుకుని మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సర్వీస్ హోమ్ నుంచి బాలిక అదృశ్యం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సర్వీస్‌హోమ్ నుంచి బాలిక అదృశ్యమైంది. మధురానగర్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాంగణంలో ఉన్న దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కళాశాలలో 19ఏళ్ల యువతి డిప్లొమా మూడో సంవత్సరం చదువుతున్నది. యువతి అదే ప్రాంగణంలో ఉన్న సర్వీస్ హోమ్‌లో 2021 నుంచి ఉంటుంది. ఈ నెల 3వ తేదీ మధ్యాహ్నం 3గంటల నుంచి యువతి కనిపించలేదు. సర్వీస్ హోమ్ ఇన్‌చార్జి ఎస్.అమరావతి అన్ని ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



పంజాగుట్ట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పంజాగుట్ట పీఎస్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సోమాజిగూడ యశోద ఆస్పత్రి సమీపంలోని ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి(50) పడివున్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి అతన్ని పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్టు గమనించారు. మృతుడు నల్ల రంగు టీ షర్ట్, నేవి బ్లూ కలర్ ప్యాంట్ ధరించాడు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ శోభన్ కోరారు.

బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా రుద్రగాని సందీప్ గౌడ్


రుద్రగాని సందీప్ గౌడ్

తార్నాక, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సీతాఫల్‌మండికి చెందిన రుద్రగాని సందీప్ గౌడ్ నియామకమయ్యారు. ఈమేరకు శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. సందీప్ గౌడ్ గతంలో బీజేవైఎం సికింద్రాబాద్ మహంకాళీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.


బోయిన్‌పల్లి ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న భద్రతా బలగాలు

ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా ఫ్లాగ్ మార్చ్

బోయిన్‌పల్లి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నిక జరుగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపడానికి శుక్రవారం బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో భద్రతా బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నట్లు బోయిన్‌పల్లి ఎస్ఐ రాజు పేర్కొన్నారు. త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతిభద్రతలను నెలకొల్పేందుకు ప్రజలు ఎలాంటి భయాలకు లోనవ్వకూడదని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఏ పార్టీ నాయకులకు భయపడకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోడానికి పోలీసులు అధికారులు ప్రజలకు భరోసా కల్పించే చర్యల్లో భాగంగా శుక్రవారం బోయిన్‌పల్లి పోలీసులు సీఐఎస్ఎఫ్ భద్రతా బలగాలు బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ నుంచి ఏడుగుడుల దేవాలయం చౌరస్తా, కంసారిబజార్, జయనగర్, ఆర్యసమాజ్, వీఆర్ ఆస్పత్రి, సీతారాంపురం, హస్మత్‌పేట్, ఓల్డ్ బోయిన్‌పల్లి, ఆర్‌ఆర్‌నగర్, మల్లికార్జున కాలనీ, దుబాయ్‌గేట్ మహాత్మ నగర్ ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి పోలీసులు ఎస్ఐలు రాజు, శివశంకర్, నాగేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలో జిల్లా సాధన సమితి నాయకులు

మరింత అభివృద్ధి చెందాలంటే
నూతన జిల్లాగా ఏర్పాటు కావాలి

● గుర్రం పవన్ కుమార్ గౌడ్

రాంగోపాల్‌పేట్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో నూతన జిల్లాగా ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్‌గౌడ్ అన్నారు. నూతన జిల్లాను ఆకాంక్షిస్తూ సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి శుక్రవారం సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.... జిల్లా ఏర్పాటైన అనంతరం 1116 కొబ్బరికాయలు సమర్పిస్తామని అమ్మవారికి మొక్కుకున్నట్లు తెలిపారు. జిల్లా ఆవశ్యకతను వివరిస్తూ సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన హర్యానా గవర్నర్, కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. తాము చేపట్టిన జిల్లా సాధన ఉద్యమానికి అన్నివర్గాల ప్రజల నుంచి సానుకూల మద్దతు లభిస్తుందని, సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు అవుతుందని పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాల్‌రాజ్ యాదవ్, ఉపాధ్యక్షుడు శైలేందర్, సభ్యులు కృష్ణ ముదిరాజ్, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.


సికింద్రాబాద్ చిలకలగూడ చౌరస్తాలో బోల్తాపడిన చెత్త లారీ

ఒలిఫెంటా బ్రిడ్జి వద్ద స్టీరింగ్ అదుపుతప్పి
బోల్తా పడ్డ జీహెచ్ఎంసీ లారీ

● తప్పిన ప్రాణాపాయం
● క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : స్టీరింగ్ అదుపుతప్పి జీహెచ్ఎంసీ చెత్త లారీ బోల్తాపడడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఇందిరా పార్కు నుంచి జవహర్‌నగర్ వైపు వెళుతున్న జీహెచ్ఎంసీ చెత్త లారీ గురువారం మధ్యరాత్రి 1 గంట సమయంలో సికింద్రాబాద్ చిలకలగూడ చౌరస్తా (ఒలిఫెంటా బ్రిడ్జి) మూల మలుపు వద్ద లారీ స్టీరింగ్ అదుపుతప్పి ఒక్కసారిగా బోల్తా పడిపోయింది. లారీ డ్రైవర్ నవీన్ ప్రమాదం నుంచి బయటపడ్డారు. ప్రాణాపాయం తప్పింది. ప్రమాదం జరిగిన కొద్ది సేపటికే గోపాలపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కేవలం స్టీరింగ్ అదుపుతప్పి బోల్తాపడినట్లు పోలీసులు, స్థానికులు భావిస్తున్నారు. ఆ సమయంలో బోల్తాపడ్డ లారీ డ్రైవర్‌ను స్థానికంగా ఉన్న ఆటో డ్రైవర్లు కాపాడి బయటికి తీసినట్లు తెలిసింది. లారీ నుంచి డీజిల్ రోడ్డుపై పారడంతో వాహనాలకు ఎలాంటి ప్రమాదం కలుగకుండా గోపాలపురం పోలీసులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నారు. గంటలోపే లారీని అక్కడి నుంచి తొలగించారు. ఆటో డ్రైవర్ల నుంచి గోపాలపురం పోలీసులు వివరాలను సేకరించారు.


బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న వీహెచ్‌పీ కేంద్రీయ సహ సంఘటన కార్యదర్శి వినాయక్ రావు దేశ్ పాండే


జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న గద్దర్ కూతురు వెన్నెల, మన్నె క్రిశాంక్ తదితరులు


జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న టి.ఎన్.శ్రీనివాస్ తదితరులు


బీజేఆర్‌నగర్‌లోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలత, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్‌కుమార్,నాగభూషణం,అబ్బాస్,కుషాల్

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

సికింద్రాబాద్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): దివంగత నేత బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు లష్కర్‌లో ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్‌లలోని పలు ప్రాంతాల్లో జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ చూపిన బాటలో నడవాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. బాలంరాయి జంక్షన్‌లో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దర్ వెన్నెల, డీ.బీ.దేవేందర్, ఎన్.శ్రీగణేష్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్, బీజేపీ నాయకురాలు సుస్మిత, కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ సభ్యురాలు బి.అనితప్రభాకర్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్లు ముప్పిడి గోపాల్, టీ.ఎన్.శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, ముప్పిడి మధుకర్, తదితరులు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. రసూల్‌పురా సర్దార్ వల్లభబాయిపటేల్ నగర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కంటోన్మెంట్ బోర్డు పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు సాద కేశవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. రెండో వార్డు రసూల్‌పురాలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి టి.ఎన్.శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు.


బోయిన్‌పల్లిలోని చిన్నతోకట్టలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జంపన ప్రతాప్


పార్శిగుట్ట చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, విద్యార్థులు


లాలాపేట్‌లోని శాంతినగర్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి


లాలాపేట్‌లోని ఇసుకబాయి వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న టీడీపీ తార్నాక డివిజన్ అధ్యక్షుడు గండికోట విజయ్ కుమార్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు


సీతాఫల్‌మండిలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సామల హేమ, అధ్యక్షుడు నందారం సీతారాం


రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో గల విక్టోరియా గంజ్ చౌరస్తాలోని జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ అతెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్

బీఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ కార్మికులకు తీరని అన్యాయం

● ప్రొఫెసర్ కోదండరాం

రాంనగర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని, ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలు జరిగాయని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, ఐఎన్‌టీయూసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి ఉద్యోగ విరమణ సభ శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది.


రాజిరెడ్డి ఉద్యోగ విరమణ సభలో ప్రొఫెసర్ కోదండరాం, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి తదితరులు

ముఖ్యఅతిథులుగా కోదండరాం, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. రాజిరెడ్డి మూడు దశాబ్దాలకు పైగా కార్మిక నాయకుడిగా ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన ఉద్యోగ విరమణ చేసినప్పటికీ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ నాయకుడిగా పోరాటం చేయాలని సూచించారు. జి.సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే చర్యలు త్వరలో పూర్తవుతాయన్నారు. కార్మిక సంఘాల పునరుద్ధరణ జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కె.రాజిరెడ్డి మాట్లాడుతూ.. కండక్టర్‌గా ఉద్యోగం ప్రారంభించి కార్మిక నాయకుడిగా ఎదిగానని తెలిపారు. భవిష్యత్‌లో కూడా కార్మికుల పక్షాన పోరాటం చేస్తానన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, మదర్ డెయిరీ పూర్వ ఎండీ యుగేందర్‌రెడ్డి, టీఎస్ ఆర్టీసీ ఐఎన్‌టీయూసీ విభాగం అదనపు కార్యదర్శులు అబ్రహం, గోపాల్, సాయిరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక నగర అధ్యక్షుడు ఆర్.ప్రకాష్, లారీ కం ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు ఆర్‌డీ చంద్రశేఖర్, నల్లవెల్లి అంజిరెడ్డి తదితరులు పాల్గొని రాజిరెడ్డిని సత్కరించారు.



మాట్లాడుతున్న పద్మారావుగౌడ్; చిత్రంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు

లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించాలి : పద్మారావుగౌడ్

ముషీరాబాద్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ హైదరాబాద్‌లో నిలబడాలంటే లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్‌లో విజయం సాధించాలని ఆ పార్టీ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్ హెరిటేజ్ హాల్‌లో ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సమన్వయ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. సికింద్రాబాద్‌లో తను గెలిస్తే అది నగరంలో బీఆర్ఎస్ బలపడడానికేనని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పదవులను అనుభవించి తమ సొంత ప్రయోజనాలకోసం పార్టీని వదిలి కొంతమంది నేతలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని విమర్శించారు. నగరానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎవరూ ఇతర పార్టీల్లో చేరడం లేదన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. స్థానిక ఎంపీ కిషన్‌రెడ్డి ఇప్పటి వరకు సికింద్రాబాద్‌లో ఎక్కడా కనిపించలేదని విమర్శించారు. మతం పేరుతో ఓట్లు అడిగే బీజేపీకి ఎన్నికల్లో ప్రజలు ఓటుతో గుణపాఠం చెబుతారని అన్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు, మాజీ కార్పొరేటర్లు వి. శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల భాగ్యలక్ష్మి హరిబాబు యాదవ్, ముఠా పద్మ, మాచర్ల పద్మజ, డివిజన్ల అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు, శ్రీధర్‌రెడ్డి, బల్లా శ్రీనివాస్‌రెడ్డి, వల్లాల శ్యామ్ యాదవ్, సయ్యద్ అహ్మద్ భక్తియార్, మీడియా సెల్ ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు ముఠా జైసింహ, డి. శివముదిరాజ్, టి. సోమన్ పాల్గొన్నారు


సికింద్రాబాద్‌లో ఏసీ బస్ షెల్టర్‌లో పనిచేయని ఏసీలు


ఊడిపోయిన పైభాగం


ఉక్కపోతతో బయట కూర్చున్న ప్రయాణికులు



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్ట్‌ను నిరసిస్తూ...
రేపు ధర్నా చౌక్‌లో సామూహిక నిరాహారదీక్ష

కవాడిగూడ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌ను నిరసిస్తూ ఈనెల 7వ తేదీన ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో సామూహిక నిరాహారదీక్ష నిర్వహిస్తున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. శుక్రవారం దోమలగూడలో పార్టీ కార్యాలయంలో కోర్ కమిటీ సభ్యులతో కలిసి సామూహిక నిరాహారదీక్షకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజ్రీవాల్‌పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నిరాహారదీక్షను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు బుర్రా రాముగౌడ్, నర్సింగ్ యమునాగౌడ్, దర్శనం రమేష్, టి రాకేష్‌సింగ్ కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



పంజాగుట్ట, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): పంజాగుట్ట పీఎస్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సోమాజిగూడ యశోద ఆస్పత్రి సమీపంలోని ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి(50) పడివున్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి అతన్ని పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు గమనించారు. మృతుడు నల్ల రంగు టీ షర్ట్, నేవి బ్లూ కలర్ ప్యాంట్ ధరించాడు. ప్యాంట్ జేబులు తనిఖీ చేయగా ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ శోభన్ కోరారు.

యువకుడిపై దాడి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): అకారణంగా యువకుడిపై దాడి చేసిన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. యూసుఫ్‌గూడకు చెందిన అస్లాంపాషా రహ్మత్‌నగర్ చౌరస్తాకు వెళ్లగా అక్కడ పాల వ్యాపారం చేసే క్రాంతి, టీ స్టాల్ ఓనర్ కుమార్, ఓ ఆటో డ్రైవర్ గొడవపడి దాడి చేశారు. దీంతో ముక్కు భాగంలో పలు చోట్ల గాయాలైన అస్లాం పాషాను అతడి స్నేహితుడు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి అతని తండ్రి అఫ్సర్ పాషాకు ఫోన్ చేశాడు. అఫ్సర్ పాషా ఆస్పత్రికి వెళ్లి విషయం తెలుసుకుని మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అదృశ్యమైన బాలుడు బంధువులచెంతకు



బంధువు తులసికి బాలుడిని అప్పగిస్తున్న పోలీసులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): అదృశ్యమైన బాలుడిని చిక్కడపల్లి పోలీసులు బంధువులకు అప్పగించారు. రాణీగంజ్ గాస్‌మండిలో నివసిస్తున్న శివానంద్ కుమారుడు తిలక్‌రాజ్ (9)ను హాస్టల్‌లో చేర్పించేందుకు చిక్కడపల్లిలో ఉంటున్న శివానంద్ మొదటి భార్య సమత స్నేహితురాలు తులసి ఇంటికి పదిహేను రోజుల క్రితం తీసుకొచ్చాడు.

ఈనెల 2వ తేదీన హాస్టల్‌లో చేర్పించడానికి అడ్మిషన్ తీసుకున్నారు. అదే రోజు తిలక్‌రాజు అదృశ్యమయ్యాడు. తులసి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం సికింద్రాబాద్ మహంకాళి దేవాలయం వద్ద తిలక్‌రాజు ఉన్నట్లు సమాచారం అందడంతో అక్కడికి చేరుకొని అతడిని చేరదీశారు. తులిసిని స్టేషన్‌కు పిలిపించి తిలక్‌రాజును ఆమెకు అప్పగించారు.

పాత నేరస్థుడి అరెస్ట్

● ఏడు తులాల బంగారు నగలు, ద్విచక్రవాహనం స్వాధీనం


వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ అక్షాన్ష్ యాదవ్,

రాంనగర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పాత నేరస్థుడిని ముషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి ఏడు తులాల బంగారు ఆభరణాలు, ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్ష్ యాదవ్, చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, సీఐ నిరంజన్ వివరాలు వెల్లడించారు. లాలాపేటలో నివసిస్తున్న వై. అశోక్‌కుమార్‌గౌడ్(29) తార్నాకలో నియోలాగ్ ఆన్‌లైన్ మార్కెటింగ్ సంస్థలో పనిచేస్తున్నాడు. ఈనెల 2వ తేదీన రాంనగర్‌లో సెయింట్‌పాయిస్ హైస్కూల్ సమీపంలో నివసిస్తున్న జి. అనంతలక్ష్మి ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాలో భద్రపరిచిన ఏడు తులాల బంగారు నగలు అపహరించి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సీసీ ఫుటేజీల ఆధారంగా కేసు దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం ముషీరాబాద్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు పట్టుబడ్డాడు. విచారించగా నేరాన్ని అంగీకరించాడు. ఏడు తులాల నగలు, ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని అతడిని రిమాండ్‌కు తరలించారు. అశోక్‌కుమార్ గతంలో నాచారం, కుషాయిగూడ, బాలానగర్ పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో ఎనిమిది చోరీ కేసుల్లో నిందితుడని డీసీపీ తెలిపారు.

సర్వీస్ హోమ్ నుంచి బాలిక అదృశ్యం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సర్వీస్‌హోమ్ నుంచి బాలిక అదృశ్యమైంది. మధురానగర్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాంగణంలో ఉన్న దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కళాశాలలో 19ఏళ్ల యువతి డిప్లొమో మూడో సంవత్సరం చదువుతున్నది. యువతి అదే ప్రాంగణంలో ఉన్న సర్వీస్ హోమ్‌లో 2021 నుంచి ఉంటుంది. ఈ నెల 3వ తేదీ మధ్యాహ్నం 3గంటల నుంచి యువతి కనిపించలేదు. సర్వీస్ హోమ్ ఇన్‌చార్జి ఎస్.అమరావతి అన్ని ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కిరణ్ ఆశయాల సాధన కోసం
కార్మిక సంఘాలు పనిచేయాలి


కిరణ్‌కు నివాళులర్పిస్తున్న సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేతలు

రాంనగర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఐఎఫ్‌టీయూ కమిటీ సభ్యుడిగా, తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకుడిగా వి. కిరణ్ ఆటో కార్మికులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాలు, సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ఎల్ పద్మ, వి. ప్రవీణ ఆధ్వర్యంలో కిరణ్ సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె. సూర్యం, గ్రేటర్ హైదరాబాద్ నాయకుడు అన్వేష్, వివిధ సంఘాల నాయకులు పాల్గొని కిరణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉదయశ్రీ రెడ్డి



బర్కత్‌పుర, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ విద్యావేత్త ఇట్టా ఉదయశ్రీ రెడ్డి నియమితులయ్యారు. సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజునారాయణ్ ముదిరాజ్ శుక్రవారం నియమాకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయశ్రీ రెడ్డి ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కళాశాలలో కామర్స్ అధ్యాపకురాలిగా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు.